18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ - కృష్ణా

గురువారం 10 ఏప్రిల్ 2025 | పేజీలు 8


### అట్రాసిటీ కేసుల్లో...

# సత్వర న్యాయం అందాలి

క్రమం తప్పకుండా డివిజన్ స్థాయి సమావేశాలు జరగాలి

ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన శిబిరాలు నిర్వహించాలి

డీవీఎంసీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు




**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్ :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందేలా, కేసులు త్వరితగతిన పరిష్కారమయ్యేలా అధికారులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, మిగతా 2లో...

## ఘనంగా శ్రీ సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవాలు ప్రారంభం



వివరాలు 6లో...

## మహిళలకు ఆసరాగా

### ఉమెన్ థ్రైవ్ ఏపీ ఆర్గనైజేషన్

ఉమెన్ థ్రైవ్ ఏపీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు రషీదా బేగం షేక్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రతి మహిళా తనకెదురైన సమస్యలకు కుంగిపోకుండా ధైర్యంగా నిలబడి సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అందుకు తగిన ప్రోత్సాహాన్ని, శిక్షణను సంస్థ అందిస్తుందని ఉమెన్ థ్రైవ్ ఏపీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు రషీదా బేగం షేక్ అన్నారు. కువైట్‌లో ఉద్యోగం 2లో

### పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకుంటే..

# అందరికి ఆరోగ్యం

తడి, పొడి చెత్త వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించండి : కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ



**మొవ్వ (ఏప్రిల్ 9) మేజర్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉండవచ్చని కృష్ణా జిల్లా కలెక్టర్ డీ.కే. బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన మొవ్వ సెంటర్లో 38 లక్షల వ్యయంతో దుకాణ సముదాయాలకు, డ్రైనేజ్ నిర్మాణాలకు డీకే బాలాజీ, స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాలు కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను మిగతా 2లో...




(మొదటిపేజీ తరువాయి)



### ప్రభుత్వ దవాఖానాలు కొలువు అయినా కాసులకు కక్కుర్తి.. కథనానికి స్పందన

ప్రభుత్వ దవాఖానాలు కొలువు అయినా కాసులకు కక్కుర్తి అనే కథనం ప్రచురించారు. ఈ కథనంపై జగ్గయ్యపేట మండల సమైక్య అధ్యక్షురాలు గద్దె రాజ్యలక్ష్మి, ఇన్చార్జ్ ఏపీయం ఎన్ వెంకట్ వెంటనే స్పందించి గ్రూపు సభ్యులను విఐవి బ్యాంక్ అధికారి సమక్షంలో విచారణ చేపట్టడం జరిగింది. అనంతరం బాధితుల నుండి వివరాలు సేకరించి ఫోర్జరీ సంతకాలతో నిధులను ప్రక్క దారి పట్టినట్లు తేలడంతో వివోఏ, బ్యాంకు అధికారిపై చర్యలకు ఉన్నతాధికారులకు పంపినట్లు సమాచారం. మండల సమైక్య అధ్యక్షురాలు బాధితులకు అండగా నిలబడి ప్రక్కదారి పట్టిన నిధులను రికవరీ చేయడంలో ప్రత్యేకంగా కృషి చేయడంతో బాధితులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

### పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకుంటే
# అందరికి ఆరోగ్యం



పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అందరూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని సూచించారు. గ్రామాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా పంచాయతీ సిబ్బంది చర్యలు చేపట్టాలని కలెక్టర్ బాలాజీ పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ మొవ్వ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేక గ్రామస్తులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ డ్రైనేజీ నిర్మాణంతో గ్రామంలో డ్రైనేజీ సమస్య తీరబోతుందని అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మొవ్వ మండలానికి జిల్లా కలెక్టర్ వారం రోజుల్లోనే మూడు పర్యాయాలు మండలంలో పర్యటన చేయటం గొప్ప పరిణామం అన్నారు. ప్రతి ఒక్కరూ తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కలిగి వేరువేరుగా పారిశుధ్య కార్మికులకు అందించాలని తద్వారా భావితరాలకు ఆరోగ్యం పెంపొందించేలా సహకరించాలని ఎమ్మెల్యే కుమార్ రాజా ప్రజలకు పిలుపునిచ్చారు. ఎంపీపీ కే ఇందిరా జడ్పిటిసి సభ్యులు ఆర్ పార్వతి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు వి పరిశుద్ధ రాజు, గ్రామ సర్పంచ్ టీ పూర్ణచంద్రరావు, స్థానిక తహసిల్దార్ కే మస్తాన్, ఎంపీడీవో జె. విమాదేవి, పంచాయతీ కార్యదర్శి కెవి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### లింగగూడెంలో దాహం కేకలు



**పెనుగంచిప్రోలు ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ :** అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అని అన్నట్లు ఉంది లింగగూడెం గ్రామ ప్రజల పరిస్థితి. గత వారం రోజులుగా లింగగూడెం గ్రామానికి మంచినీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకునే అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ లేరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మునేటిలో నీరు ఉన్నాయి, విద్యుత్ సరఫరా, మోటర్లు, పైపులైన్లు అన్ని సక్రంగానే ఉన్నాయి కానీ..... మంచి నీళ్లు వదిలే ఆపరేటర్(పిట్టర్) లేరని అందువల్ల గ్రామానికి నీటి సరఫరా నిలిచిపోయిందని కొంతమంది అధికారులు తెలుపుతున్నారు. అసలే వేసవికాలం కావడంతో గ్రామంలోని బోర్లన్నీ అడుగంటిపోయాయి. దీంతో ఇటు బోర్లు లేక అటు పంచాయతీ వాటర్ రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే చర్యలు తీసుకొని గ్రామానికి మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అట్రాసిటీ కేసుల్లో సత్వర న్యాయం అందాలి



(మొదటిపేజీ తరువాయి)

పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల రక్షణతో పాటు ఎస్సీ, ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం-జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ) సమావేశం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగింది. అట్రాసిటీ కేసుల విచారణలో పురోగతి, బాధితులకు పరిహారం, క్షేత్రస్థాయిలో పౌర హక్కుల రక్షణకు తీసుకుంటున్న చర్యలు తదితరాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని.. చట్టం పటిష్ఠ అమలుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పరిహారం అందించేందుకు, కేసుల సత్వర విచారణలో ఎలాంటి అవరోధాలు ఎదురుకాకుండా చూడాలని, కులధ్రువీకరణ, మెడికల్ సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. 2022, ఏప్రిల్ 4 నుంచి ఇప్పటి వరకు చూస్తే తిరువూరు డివిజన్‌లో పది కేసుల్లో బాధితులకు రూ. 10,75,000, విజయవాడ డివిజన్‌లో 150 కేసుల్లో బాధితులకు రూ. 1,78,21,250, నందిగామ డివిజన్‌లో 56 కేసుల్లో బాధితులకు రూ. 65 లక్షలు మేర మొత్తం 216 కేసుల్లో దాదాపు రూ. 2.54 కోట్ల మేర ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని సూచించారు. డివిజన్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు కూడా క్రమంతప్పకుండా జరిగేలా ఆర్డీవోలు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ 2023, డిసెంబర్ 21 నుంచి 2024, డిసెంబర్ 31 వరకు పశ్చిమ, దక్షిణ, ఉత్తర, మధ్య డివిజన్లతో పాటు నందిగామ డివిజన్, మైలవరం డివిజన్, మహిళా పీఎస్ పరిధిలో వేధింపుల నిరోధక చట్టానికి సంబంధించి 31 పెండింగ్ అండర్ ఇన్వెస్టిగేషన్, 30 పెండింగ్ ట్రయల్ కేసులు ఉన్నట్లు వివరించారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం జరిగేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాస శిరోమణి, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డీసీపీ కేజీవీ సరిత, విజయవాడ, నందిగామ, తిరువూరు ఆర్డీవోలు కావూరి చైతన్య, కె.బాలకృష్ణ, కె.మాధురి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు ఆసరాగా ఉమెన్ థ్రైవ్ ఏపీ ఆర్గనైజేషన్

(మొదటిపేజీ తరువాయి)



చేస్తున్నరషీదా బేగం తనకెదురైన అనుభవాలు, ఎన్నో విధాలుగా బాధపడుతూ నష్టపోతున్న, నిరాశ్రయులైన మహిళలకు ఆసరా కల్పించాలన్న అభిప్రాయంతో ఉమెన్ థ్రైవ్ ఏపీ ఆర్గనైజేషన్ స్థాపించినట్లు ఆమె వివరించారు. రషీదా బేగం కువైట్ నుంచి తన స్వస్థలమైన గూడూరుకు వచ్చారు. ఉమెన్ థ్రైవ్ ఏపీ ఆర్గనైజేషన్ డైరెక్టర్లతో రషీదా మచిలీపట్నం విచ్చేసిన సందర్భముగా మీడియాతో మాట్లాడారు.మహిళలకు కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ నైపుణ్యాలు వంటి అధునాతన సాంకేతిక విద్యపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులు, వివాహ కార్యక్రమాల నిర్వహణ, సేంద్రీయ కూరగాయల పెంపకం, పూల తోటల పెంపకం, ఇంటి, తోట పనిలో శిక్షణ ఇస్తున్నట్లు రషీదా చెప్పారు.వ్యాపార పరిజ్ఞానాన్ని అందించడం ద్వారా మహిళలు తమ సొంత వ్యాపారాలను ప్రారంభించేలా ప్రోత్సహించడం, 50 ఏళ్లు పైబడిన మహిళలకు రాత్రి పాఠశాలలను ఏర్పాటు చేయడం, పేద పిల్లలకు ఉచిత విద్యా సహాయం, స్కాలర్‌షిప్‌లు, కెరీర్ మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి పోలీసు అధికారులు, ఆసుపత్రులు, వైద్యులతో పాఠశాలల్లో పిల్లలకు ప్రేరణాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. రాజకీయ అవగాహన, చట్టపరమైన హక్కులపై సెమినార్‌లను నిర్వహిస్తూ, వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేక పాఠశాలలు, శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు రషీదా తెలిపారు. ఫౌండేషన్ కింద శిక్షణ పొందిన వ్యక్తులకు గుర్తింపు ధృవీకరణ పత్రాలను జారీ చేయడం ప్రభుత్వ గుర్తింపు పొందిన నైపుణ్య అభివృద్ధి కోర్సులను పరిచయం చేయడం నిర్వహిస్తున్నట్లుగా ఆమె తెలిపారు. పాత దుస్తులను సేకరించి అవసరమైన వారికి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పూల తోటలు, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతున్నట్లు తెలిపారు. పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం, రోడ్లపై చెత్త వేయడాన్ని ఫోటో ఆధారం తో మునిసిపాలిటీకి నివేదించడం, నో పార్కింగ్ జోన్లలో పార్క్ చేసిన వాహనాలను ఫోటో రుజువుతో సమీప పోలీస్ స్టేషన్ కు చేరేలా చేయడం, ట్రాఫిక్ నియమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, రహదారి భద్రతను ప్రోత్సహించడం వంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు రషీదా తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మహిళల భద్రతకై "ఫ్రెండ్లీ పోలీస్"గా వ్యవహరించడంవంటి సృజనాత్మక కార్యక్రమాలతో సంస్థ ముందడుగులు వేస్తున్నట్లు రషీదా చెప్పారు. తమ సంస్థ ను స్థాపించిన అతి తక్కువ కాలంలోనే సంస్థలో దాదాపు 5లక్షల మంది సభ్యులు ఉన్నారని, సభ్యులందరికీ ప్రతి రోజూ ఆన్లైన్లో రకరకాల శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లుగా ఆమె తెలిపారు. ప్రతి మహిళా సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలనేదే మా సంస్థ లక్ష్యమని అందుకు తగిన విధమైన సలహాలు, సూచనలు స్వీకరించడానికి సంస్థ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని రషీదా చెప్పారు.

## కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్లపై పెంచిన రూ.50లను వెంటనే తగ్గించాలి




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పెట్రోల్,డీజిల్ పై కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాని రద్దుచేసి, అంతర్జాతీయంగా ముడి చమురు ధరలకు అనుగుణంగా, స్థానికంగా ధరలు తగ్గించాలని సిపిఎం పార్టీ మచిలీపట్నం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయల రేటు పెంపుదలను వ్యతిరేకిస్తూ కోనేరు సెంటర్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు అమాంతం పడిపోతున్న, కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని పెంచి ప్రజానీకంపై మరింత భారం వేస్తుందని, ఎక్సైజ్ డ్యూటీలు అదనంగా పెంచి తగ్గింపు లాభాలకు ప్రజలకు చేరనీయకుండా దొడ్డి దారిన దోచుకుంటుందని ఆయన అన్నారు. 2014 నుంచి 2016 మధ్య మోడీ సర్కార్ ఇంధనాలపై 9సార్లు ఎక్సైజ్ సుంకాన్ని పెంచిందని ఆయన అన్నారు. 2024 నుంచి ముడి చమురు ధరలు 20 శాతానికి పైగా పడిపోయినప్పటికీ ఇంధన ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయకుండా ప్రజలపై కేంద్ర ప్రభుత్వం భారాలు వేస్తుందని, అదేవిధంగా పెట్టుబడుదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్న విధానాన్ని ప్రజలందరూ ఐక్యంగా వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు కొడాలి శర్మ మాట్లాడుతూ రిటైల్ మార్కెట్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుతాయని ఆశించిన వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం నిలువునా వంచన గురి చేస్తుందని ఆయన అన్నారు. ప్రపంచ మార్కెట్లో చమురు ధరలు తగ్గినప్పుడల్లా ఆ ప్రతిఫలాలను ప్రజలకు అందకుండా బిజెపి సర్కార్ ఎక్సైజ్ సుంకాన్ని ప్రజలపై బాధితోందని ఆయన విమర్శ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల్ని ప్రజలందరూ ఐక్యంగా ఎదుర్కోవాలని, సిపిఎం పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యులు సీ హెచ్. జయరావు, టి చంద్రపాల్, ఎండి యూనస్, తమ్ము చాందిని దుర్గ, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ ధనుంజయ రావు,ఐద్వానగర అధ్యక్షులు సిహెచ్. విజయలక్ష్మి, ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి తమ్ము.యువ కిషోర్, ఈడే రామారావు డి. సత్యనారాయణ,వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై నిరసన



జగ్గయ్యపేట,ఏప్రిల్ 9, మేజర్ న్యూస్ : గ్యాస్ పై 50 రూపాయలు, పెట్రోల్, డీజిల్ లపై 2 రూపాయలు ధరలు పెంచడంపై జగ్గయ్యపేట మండల, పట్టణ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గ్యాస్ బండ, కట్టెలు పెట్టీ వంట చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజలపై పెనుభారాలు మోపుతుందన్నారు. గ్యాస్ బండపై ఎన్నడూ లేని విధంగా 50 రూపాయలు పెంచడం, డీజిల్, పెట్రోల్ పై 2 రూపాయల పెంచడం మరీ దారుణం అన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ఒకపక్క క్రూడ్ ఆయిల్ బేరెల్ ధరలు తగ్గుతుంటే మరోపక్క కేంద్ర ప్రభుత్వం వీటి ధరల పెంచడం ఏంటని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నిత్యవసర ధరలు, కరెంటు చార్జీలు పెరగటంతోనే ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని మరో ప్రక్క గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంతో మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా ప్రజల పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రావెళ్ల నాగశేషు, వివి రాంప్రసాద్, కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, కాకనబోయిన లింగారావు, షేక్ గౌస్ మియా, షేక్ మీరా సాహెబ్, భూశమ్మ, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ రాజేశ్వరరావుకు విప్లవ నివాళులు



మొవ్వ (ఏప్రిల్ 9) మేజర్ న్యూస్ : సిపిఐ నేత చండ్ర రాజేశ్వర రావు 31వ వర్ధంతి కూచిపూడి పెదపూడి సెంటర్లో గల కాంచన రావు సిపిఐ కార్యాలయంలో సిపిఐ సమితి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ సిపిఐ సమితి కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసరావు సహాయ కార్యదర్శి కే వి అప్పారావు పార్టీ నేతలు కే నాగేశ్వర రావు పి శ్రీలక్ష్మి సిహెచ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పురమిత్ర యాప్‌పై ప్రత్యేక దృష్టి సారించండి

### సిబ్బందిని ఆదేశించిన ఇంచార్జి కమిషనర్

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగర పాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ బుధవారం నాడు సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కమిషనర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలకు మెరుగైన సేవలు కోసం అందుబాటులోకి తీసుకువచ్చిన పురమిత్ర యాప్ తో సిబ్బంది ప్రజలకు నుండి వచ్చిన సేవలకు వెంటనే స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని. ప్రజలకు పురమిత్ర ఆప్ గురించి అవగాహన కల్పించి వారికి పురమిత్ర యాప్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తెలియపరచాలని తెలిపారు. సచివాలయం సిబ్బంది ప్రతిరోజ తమ పరిధిలో గల సమస్యలను తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని టెలికాన్ఫరెన్స్లో ఇంచార్జ్ కమిషనర్ అన్నారు.

## ఇంధన ధరలు పెరుగుదలపై సీపీఎం పార్టీ నిరసన



**జగ్గయ్యపేట: ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ పై 50 రూపాయలు, పెట్రోల్, డీజిల్‌లపై 2 రూపాయలు ధరలు పెంచడంపై జగ్గయ్యపేట మండల, పట్టణ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గ్యాస్ బండ, కట్టెలు పెట్టీ వంట చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజలపై పెను బారాలు మోపుతుందన్నారు. గ్యాస్ బండపై ఎన్నడూ లేని విధంగా 50 రూపాయలు పెంచడం, డీజిల్, పెట్రోల్ పై 2 రూపాయల పెంచడం మరీ దారుణం అన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ఒకపక్క క్రూడ్ ఆయిల్ బేరెల్ ధరలు తగ్గుతుంటే మరోపక్క కేంద్ర ప్రభుత్వం వీటి ధరల పెంచడం ఏంటని ప్రశ్నించారు. నిత్యవసర ధరలు, కరెంటు చార్జీలు పెరగటంతోనే ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని మరో ప్రక్క గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంతో మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా ప్రజల పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రావెళ్ల నాగశేషు, వివి రాంప్రసాద్, కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, కాకనబోయిన లింగారావు, షేక్ గౌస్ మియా, షేక్ మీరా సాహెబ్, భూశమ్మ, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల జీర్ణోద్ధరణలకు అడుసుమిల్లి కుటుంబ విరాళం



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి దేవస్థానం గోపురం, శ్రీ గంగానమ్మ తల్లి ఆలయాల జీర్ణోద్ధరణలకు కీ.శే. ఆడుసుమిల్లి గోపాలరావు, సీతామహాలక్ష్మి జ్ఞాపకార్ధం వారి కుటుంబ సభ్యులు రూ.1,03,482/-ల విరాళం జీర్ణోద్ధరణల కమిటీ పెద్దలు వల్లభనేని వెంకట్రావు, పోలవరపు వెంకట్రావులకు అందచేశారు. కార్యక్రమంలో పెద్దలు వల్లభనేని వెంకట సుబ్బారావు, వల్లభనేని వరప్రసాద్, యెనిగళ్ళ నాగేశ్వరరావు, చాపరాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్, 5వతరగతి ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు ఆహ్వానం



ఎ.కొండూరు, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం కృష్ణారావు పాలెం పాఠశాల కళాశాల లో 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్ష (ఏపీ బి ఆర్ ఏ జి సెట్) ఏప్రిల్ 13న అనగా ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు 5వ తరగతి విద్యార్థులకు, మధ్యాహ్నం 2 గంటల నుండి 4:30 గంటల వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని ప్రిన్సిపాల్ కె.సిద్దయ్య తెలిపారు. ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులందరూ హాల్ టికెట్ లేదా ఏదైనా గుర్తింపు కార్డు ( ఆధార్ కార్డ్) తో పరీక్షకు హాజరు కాగలరని ప్రిన్సిపల్ కె.సిద్దయ్య తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్లను వెబ్సైట్ నుండి లేదా ఈ క్రింది ఫోన్ నెంబర్ కు 9704550060 సంప్రదించగలరని సిద్దయ్య కోరారు.

## పోషక ఆహారంపై అవగాహన



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల వారు అంగన్వాడి కేంద్రం, బోళ్ళపాడు గ్రామం, అంబేద్కర్ నగర్, ఘంటశాల గ్రామాలలో మహిళలకు, పోషణ పక్వాడ ఈనెల 8 నుంచి 22 వరకు వేరు వేరుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల సమన్వయకర్త డా. డి. సుధారాణి పోషణ పక్వాడ ప్రాముఖ్యతను పెరటి తోటల ప్రాముఖ్యతను వివరించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జి. కృష్ణవేణి పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పిల్లల ఆరోగ్యం పోషణ పై 1000 రోజులు తీసుకోవలసిన జాగ్రత్తలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషకాహార పెరటి తోటల పెంపకం, పిల్లలో అధిక బరువు పెరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. లో బోళ్ళపాడు, ఘంటశాల అంగన్వాడి టీచర్లు గ్రామ మహిళలు పాల్గొన్నారు.



## ఘనంగా వ్యాపారవేత్త సలీం భాష భాయ్ వివాహ వేడుక

**అమరావతి, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త, సుప్రీమ్ లేఔట్ అపార్ట్మెంట్ ఎండి సలీం భాషా భాయ్ వివాహ వేడుక రిసెప్షన్ హైదరాబాద్ హైటెక్ సిటీ మై హెూమ్ భుజ క్లబ్ హౌస్ నందు ఘనంగా నిర్వహించారు. రిసెప్షన్ వేడుకలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, తెలంగాణ మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్, గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు, పలువురు సినీ తారలు ,పలువురు రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖ వ్యాపారస్తులు, రియల్ ఎస్టేట్ బిల్డర్స్ హాజరై సలీం భాషకు బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏసీ విభాగంలో పరిశ్రమ వృద్ధిని అధిగమించిన సామ్‌సంగ్



**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, జనవరి, మార్చి నెలల మధ్య ఎయిర్ కండిషనర్ల అమ్మకాలు రెండు రెట్లు పెరిగాయని, ఇది పరిశ్రమ వృద్ధి 20-25 శాతం కంటే ఎక్కువగా ఉందని తెలిపింది. పరిశ్రమలో అత్యుత్తమంగా ఉన్న వృద్ధి భారతదేశంలో క్యాలెండర్ సంవత్సరం మొదటి త్రైమాసికంలో సామ్ సంగ్ 10 శాతం మార్కెట్ వాటాను పొందడంలో సహాయపడింది. పరిశ్ర మలో వృద్ధికి తాము నాయకత్వం వహించబోతున్నామని, మెరుగైన వృద్ధితో తమకు మంచి మార్కెట్ వాటా కూడా ఉంటుందని విశ్వసిస్తున్నామని సామ్‌సంగ్ డిజిటల్ ఉపకరణాల వ్యాపారం వైస్ ప్రెసిడెంట్ ఘుఫ్రాన్ ఆలం అన్నారు.

## పొగ రహిత దార్శనికత వైపు పురోగతిని వివరిస్తూ ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ నివేదిక

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ ఇంక్ తన ఆరవ వార్షిక సమగ్ర నివేదికను విడుదల చేసింది. ఇది కంపెనీ వ్యాపార పరివర్తనను, స్థిరత్వ డిస్క్లోజర్ 10వ ఏడాదిని సూచిస్తుంది. భాగస్వాములకు, ఇతర వాటాదారులకు దీర్ఘకాలిక విలువను అందించడంలో ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ నిరంతర పురోగతిని ఈ అధ్యయన పత్రం వివరిస్తుంది. అదే సమయంలో దాని పొగ రహిత ప్రత్యామ్నాయాలు వీలైనంత త్వరగా సిగరెట్లను వాడుక నుంచి లేకుండా చేయాలనే దాని ఉద్దేశ్యాన్ని తదుపరి దశకు తోడ్కొని వెళుతుంది. “మా 2024 ఇంటిగ్రేటెడ్ నివేదిక ఐక్యూవోఎస్, వీవ్, జద్వైఎన్ వాణిజ్యీకరణ 10వ వార్షికోత్సవాన్ని, ఆధునిక చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకమైన వ్యాపార పరివర్తనలలో ఒకదాన్ని సాధించే దిశగా మా ప్రయాణాన్ని గుర్తించే మైలురాయి ఏడాదిని జరుపుకుంటోంది” అని ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జాసెక్ ఓల్జాక్ అన్నారు.

# పోస్టర్ రహిత విజయవాడ నగరం

### పోస్టర్లను అతికించుట నిషేదం

### విజయవాడ నగర పాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్ ఆదేశాలు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరం పోస్టర్ రహిత నగరం అయినందున బహిరంగంగా బ్యానర్లు పోస్టర్లు ఫ్లెక్సీలు అతికించడం నిషేధమని తెలిపారు నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్. బహిరంగ ప్రదేశాలను వికృతీకరించడం నివారణ, అశ్లీల, అభ్యంతరకరమైన పోస్టర్లు, ప్రకటనల నిషేధ చట్టం, 1997 (1997లోని చట్టం 28) ని అనుసరించి విజయవాడ నగరం పోస్టర్ రహిత నగరం అయినందున కొన్ని నియమ నిబంధనలను పాటించవలసివుంటుంది. ఇందులో భాగంగా విజయవాడ నగరం లో ప్రజారోగ్యం, పర్యావరణ పరిస్థితులు ద్రుష్టిలో వుంచుకొని, నగర సుందరీకరణను కాపాడుకొనుటకు నగరంలో ప్రభుత్వ, ప్రైవేటు భవనములు/ ప్రహరి గోడలు/ట్రాఫిక్ డివైడర్లు/ కరెంటు పోల్స్/ ట్రాఫిక్ ఇలాండ్స్ / ఫ్లైఓవర్లు/ బ్రిడ్జిలు తదితర ప్రాంతములలో పోస్టర్లను అతికించుట నిషేదం అని అన్నారు. వివిధ సంస్థల వారు తమ ప్రకటనల నిమిత్తము వాల్ పోస్టర్లను నగరంలో పైన వుదహరించిన విదముగా ఎక్కడైనా అతికించిన యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోనబడునని, వారి వద్ద నుండి అనగా ప్రకటన దారులు/ప్రింటింగ్ ప్రెస్ వారి నుండి ఒక లక్ష రూపాయల వరుకు గరిష్ట పేనాలిటి వసూలు చేయుబడునని, నగరంలో ఇప్పటికె పైన ఉదహరించిన ప్రాంతములలో పోస్టర్లను అతికించిన, ప్రింటింగ్ చేసిన వారలను గుర్తించటమైనదని, వారందరిపై తదుపరి చర్యలను తెసుకోనుట, క్రిమినల్ కేసులు నమోదుచేయుట జరుగుతుంది అని సదరు ప్రకటన దారులు/ప్రింటింగ్ ప్రెస్ వారికీ గమనించగలరని కోరారు.

## ఏఎంసీ చైర్మన్ దోనేపూడికి ఘన సత్కారం



**మొవ్వ (ఏప్రిల్ 9) మేజర్ న్యూస్:** ఇటీవల కూటమి ప్రభుత్వం నూతనంగా నియమించిన మొవ్వ మార్కెట్ కమిటీ చైర్మన్ దోనేపూడి శివరామయ్యను కూచిపూడి రోటరీ క్లబ్ సభ్యులు బుధవారం ఘనంగా సత్కరించారు. శివరామయ్య కూచిపూడి రోటరీ క్లబ్ సభ్యునిగా ఎంతో సేవా దృక్పథంతో పనిచేశారని ఆయన సేవలను గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రభుత్వ నియమించడం ఎంతో అభినందనీయమని రోటరీ క్లబ్ సభ్యులు అభిప్రాయ వ్యక్తం చేశారు. శివరామయ్య భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలు అందించాలని సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండవీటి విజయలక్ష్మి,రోటరీ క్లబ్ అధ్యక్షులు కే మంజునాథ్, సభ్యులు జె హనుమకుమార్, సాయి, కే రామాంజనేయులు, వీ రవిబాబు, పి రమేష్ బాబు, కొండవీటి అమరబాలేశ్వరరావు, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరు ఆర్ఐగా జి.హనుమంతరావు బాధ్యతలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండల నూతన రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాధ్యతలను జి. హనుమంతరావు బుధవారం చేపట్టారు. నందివాడ తహశీల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ జి. హనుమంతరావు పదోన్నతిపై గుడ్లవల్లేరు రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా నియమితులయ్యారు. గతంలో గుడ్లవల్లేరు రెవెన్యూ ఇన్స్పెక్టర్ బేగం బదిలీ తర్వాత రెవెన్యూ ఇన్స్పెక్టర్ నియామకం చేయకపోవడంతో సీనియర్ అసిస్టెంట్ పి.శివకుమార్ అదనపు బాధ్యతలు నిర్వహించారు. ఎట్టకేలకు నూతనంగా ఆర్ఐ గా నియామకమై బాధ్యతలు చేపట్టిన జి.హనుమంతరావును మండల విఆర్వోలు, కార్యాలయం సిబ్బంది కలసి అభినందనలు తెలిపారు.

## ఎంఎస్ఎం ఈ పార్క్ నేలకొల్పుటకు అనువైన స్థలాలను గుర్తించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో నియోజకవర్గానికి ఒక ఎం ఎస్ ఎం ఈ పార్క్ నేలకొల్పుటకు అనువైన స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రెవెన్యూ డివిజన్ అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి ఛాంబర్ నుండి రెవెన్యూ డివిజనల్ అధికారులతో ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటు పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో విరివిగా పరిశ్రమలు నెలకొల్పాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి ఒక ఎమ్మెస్ ఎం ఇ పార్కు ఏర్పాటు చేయుటకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిఐసి జిఎమ్ వెంకట్రావు, ఏపి ఐఐసి జోనల్ మేనేజర్ బాబ్జి, మచిలీపట్నం, ఉయ్యూరు గుడివాడ ఆర్డీవోలు స్వాతి, హేలా షారోన్, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవు

### తహసీల్దార్ మస్తాన్



**మొవ్వ (ఏప్రిల్ 9) మేజర్ న్యూస్ :** మీసేవ, సచివాలయాల్లో రెవెన్యూ సేవలకు సంబంధించిన ధ్రువ పత్రాలకు అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవని స్థానిక తహసిల్దార్ కే. మస్తాన్ హెచ్చరించారు. మీసేవ, సచివాలయాల్లో ప్రభుత్వం నిర్ణయించిన రుసుము పట్టికలో సూచించిన రుసుము మాత్రమే దరఖాస్తుదారులు నుంచి వసూలు చేయాలని తెలిపారు. మీ సేవ కేంద్రం నిర్వాహకులు సచివాలయాల్లో సంబంధిత సిబ్బంది అధిక రుసుము వసూలు చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ మస్తాన్ తెలిపారు.

# ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటుకు కృషి చేయాలి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారి అంగీకారంతో ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యాధికారులను ఆదేశించారు.బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ అధికారులు, ఆర్డీవోలతో సంయుక్త సమావేశం నిర్వహించి పాఠశాలల పునర్వ్యవస్థీకరణ పై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో విద్యార్థుల తల్లిదండ్రుల అంగీకారం మేరకు అనువైన చోట ఆదర్శ ప్రాథమిక పాఠశాల (మోడల్ ప్రైమరీ స్కూల్ – ఎంపిఎస్) ఏర్పాటు చేయవలసి ఉందన్నారు.విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి మండలానికి కనీసం 3 లేదా 4 ఆదర్శ పాఠశాలల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.ఇందులో భాగం గా గతంలో మాదిరి విద్యార్థుల తల్లిదండ్రులు అందరితో సమావేశం నిర్వ హించకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి చదువుకుంటున్న విద్యార్థుల ఇం టింటికి వెళ్లి వారి తల్లిదండ్రులతో ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రాముఖ్యతను వివరించాలన్నారు. ఒక మంచి తరుణమని, 1,2 తరగతులు ఎలాంటి మార్పు జరగకుండా అదే ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతాయని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయులు ఉండటం వలన చక్కగా చదువుకుంటారని అవగాహన కలిగించాలన్నారు. మనం పని చేసే కాలంలో ఎలాంటి తప్పు జరగకుండా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారికి మంచి జరిగేలా చొరవ చూపాలన్నారు. ఇదొక మంచి తరుణం అని, ఈరోజు మనం తీసుకునే నిర్ణయంపై విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. ఇటీవల తాను ప్రభుత్వ పాఠశాలలు సందర్శించినప్పుడు 5వ తరగతి విద్యార్థుల ప్రతి భను పరీక్షించగా వారు లెక్కలు సరిగా చేయలేకపోతున్నారని, విద్యార్థులు చాలా వెనుకబడి పోతున్నారని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రైవేట్ పాఠశా లల విద్యార్థులకు దీటుగా నెగ్గుకొని రావాలంటే మార్పు చాలా అవసరం అన్నారు. అదే కనుక ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉన్నపక్షంలో విద్యార్థులు బాగా విద్యను నేర్చుకుంటారన్న విషయం తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. మండలానికి మూడు లేదా నాలుగు మండల ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఇది చరిత్రలో నిలిచిపోయే ఒక ప్రక్రియ అని చెప్పారు. క్షేత్రస్థాయిలో పర్యటించేటప్పుడు సచివాలయ సిబ్బందిని, మండల ప్రత్యేక అధికారులను, ఎంపీడీవోలతో సమన్వయం చేసుకొని అనుకున్న లక్ష్యాన్ని సజావుగా నెరవేర్చాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, డి ఈ ఓ పివిసి రామారావు, కె ఆర్ సి కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, మచిలీపట్నం ఉయ్యూరు ఆర్ డి ఓ లు స్వాతి, బిఎస్ హేలా షారోన్, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, మెప్మా పిడి సాయిబాబు ఉప విద్యాధికారులు, పలువురు మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# అమ్రిత సాయిలో జాతీయ స్థాయి టెక్నో సైబర్ ఫెస్ట్









**కంచికచర్ల ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ :** అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి లో టెక్నో సైబర్ ఫెస్ట్ అసిస్ట్ ఆహ్వాన్ 2కే25 ను నిర్వహించడం జరిగిందని సెక్రటరీ, కరస్పాండెంట్ కె.రామ మోహన రావు బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు వారిలోని విజ్ఞానానికి సృజనాత్మకత ను జోడించి నూతన ఆవిష్కరణ లను రూపొందించవచ్చునని స్పష్టం చేశారు. ఈ విధంగా వారు దేశ సాంకేతిక అభివృద్ధి లో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. ఈ పోటీలలో రాష్ట్ర నలుమూలల నుండి ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించారు. సైబర్ క్యాంప్, ట్రెజర్ హంట్, కోడింగ్ కంటెస్ట్, ఐడియా ఫోర్జ్, పోస్టర్ ప్రెజెంటేషన్స్ వంటి వివిధ సాంకేతిక అంశాల పై పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శశిధర్ మాట్లాడుతూ స్టూడెంట్ యాక్టివిటీ క్లబ్స్ ద్వారా కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయి లో ఈ టెక్నో సైబర్ ఫెస్ట్ ను నిర్వహిస్తున్నారని, మంచి ఇంజనీర్ గా రూపుదిద్దుకోవాలంటే విద్యార్థులకు క్రమ శిక్షణతో పాటు, స్వయం నియంత్రణ, నూతన సాంకేతిక అంశాల పై పట్టు ఉండాలని తెలియచేసారు. దేశాభివృద్ధిలో ఇంజనీర్ పాత్ర చాలా కీలకమని ఈ సందర్భం గా గుర్తు చేసారు.ఈ పోటీలలో సైబర్ క్యాంపు విభాగం లో అమ్రిత సాయి సీఈసీ విద్యార్థులు వి చరణ్ ప్రకాష్ అండర్ టీం సిస్టం హ్యాకింగ్ లో మొదటి స్థానాన్ని ఈ సి ఈ విద్యార్థులు సిహెచ్ బాలాజీ అండ్ టీం మొబైల్ హ్యాకింగ్ లో రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కోడింగ్ కంటెస్ట్ లో మొదటి స్థానాన్ని మిక్ కళాశాల ఐటి బ్రాంచ్ విద్యార్థులు కే పాల్ జొనాథన్, కె ధను వెంకటేష్, ఎస్.కె ఇషాక్, రెండవ స్థానాన్ని అమ్రిత సాయి కళాశాల సి ఎస్ డి విద్యార్థులు బి జీవన్ కుమార్, బి తులసి రామ్ కైవసం చేసుకున్నారు. ఐడియా ఫోర్జ్ విభాగం లో అమ్రిత సాయి సి ఎస్ డి విద్యార్థులు ఎన్ నరేం ద్ర, కె కృష్ణ మొదటి స్థానాన్ని, మహారాష్ట్ర పూణే కు చెందిన సింబైసిస్ ఇన్స్టిట్యూట్ విధ్యార్థులు ధీమన్, జైన్,శర్మ, వైభర్ రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ట్రెజర్ హంట్ విభాగం లో అమ్రిత సాయి మొదటి సంవత్స రం విద్యార్థులు ఎస్.కె ఆశిక్ పాష ఈ ఈ ఈ ఎస్ త్రినాథ్ ఈసీఈ మొదటి స్థానాన్ని, అమ్రిత సాయి రెండవ సంవత్సరం ఈసీఈ విద్యార్థులు ఎం వెంకటేశ్వర రావు, ఎస్ ప్రవీణ్ కుమార్ రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా.. యార్లగడ్డ



**గన్నవరం, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి ఉప్పలమ్మ తల్లి దీవెనలు ఉండాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కోరారు. టిడిపి నాయకులు కాసరనేని రాజా మైలవరం మండలం, చంద్రాల గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో ఉప్పలమ్మ తల్లి –ఎల్లమ్మతల్లి విగ్రహా ప్రతిష్ట చేసి కళ్యాణోత్సవం జరిపారు. ఈ సందర్భంగా బుధవారం అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన యార్లగడ్డ వెంకట్రావు ఉప్పలమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గన్నవరం నియోజకవర్గ ప్రజల సుఖశాంతులతో ఉండాలని, నియోజవర్గంతో పాటు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. తల్లి ఆశీస్సులతో గన్నవరం నియోజకవర్గాన్ని పూర్తిస్తాయి లో అభివృద్ధి చేస్తానన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. భోజనానంతరం అయన విజయవాడ తరలి వెల్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, గుండపనేని ఉమా ప్రసాద్, కొమ్మారెడ్డి రాజేష్, దుట్టా శ్రీమన్నారాయణ, కాటూరు విజయవాడ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సగటు వేతనం రూ.307 వచ్చేలా చూడాలి

**2025-26లో 80 లక్షల ఉపాధి హామీ పనిదినాలు లక్ష్యం**

**మండలాల వారీగా లక్ష్యాల సాధనకు అధికారులు కృషిచేయాలి**

**పథకం లక్ష్యం పూర్తిస్థాయిలో నెరవేరేలా పనిచేయాలి**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 09, మేజర్ న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో వేతన దారులకు పని కల్పించడంలోనూ, సగటు దినసరి వేతనం రూ. 307 వచ్చేలా చూడటంలోనూ నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా చేరుకోవాలని కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి డ్వామా అధికారులతో కలిసి ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బందితో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరుతెన్నులతో పాటు సగటు రోజువారీ వేతనాలు, గ్రామాల వారీగా వేతనదారుల హాజరు, వారికి అందుతున్న వేతనం తదితరాల్లో పురోగతిని సమీక్షించారు. 2025-26కు గాను జిల్లాలో 80 లక్షల పనిదినాలను లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఈ నేపథ్యంలో గతేడాది గణాంకాల ఆధారంగా ఈ ఏడాది మండలాలు, రోజుల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది కృషిచేయాలని ఆదేశించారు. ఈ ఏడాది మార్చి నుంచి జూన్ వరకు 2,737 పంట కుంటల నిర్మాణాన్ని లక్ష్యంగా నిర్దేశించగా, 69 కుంటల నిర్మాణం 100 శాతం పూర్తయిందని, మరో 1,029 పంట కుంటలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వీటిని త్వరితగతిన పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. పంట కుంటలపై సచివాలయం స్థాయిలోని వ్యవసాయ, ఉద్యాన శాఖ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. వేసవిలో పశువులతో పాటు గొర్రెలు, మేకలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా ఉపాధి హామీ పథకం అనుసంధానంతో నీటి తొట్టెలను ఏర్పాటు చేయడం జరుగుతోందని.. పశు సంవర్థక శాఖ 277 తొట్టెల పనులను గుర్తించి, పనులు చేపట్టడం జరిగిందని, మిగిలిన వాటికి సంబంధించిన పరిపాలనా అనుమతుల ప్రక్రియ ఈ నెల 12 నాటికి పూర్తిచేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యాన పంటల సాగుకు 2025-26లో ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కనీసం 20 ఎకరాలను గుర్తించాలని, జిల్లా లక్ష్యం 4,000 ఎకరాలుగా ఉందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ వ్యవస్థకి జగన్ వెంటనే క్షమాపణ చెప్పాలి

**అవినీతి సామ్రాజ్యానికి మీరు రాజు**

**నిజాయితీకి పోలీసులు రారాజులు**

**జగన్ తీరును ఖండించిన పోలీస్ అధికారి మంగ్యా నాయక్**




**జగ్గయ్యపేట, ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ :** మండలంలో చిల్లకల్లు గ్రామంలో ఉన్న పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ మంగ్యా నాయక్ ప్రముఖ ఛానల్ తో మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పోలీస్ వ్యవస్థ పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై మండిపడ్డారు. అయ్యా పులివెందుల ఎమ్మెల్యే మీరు మాట్లాడుతున్న మాటలు వింటుంటే అసలు నవ్వాలో,ఏడవలో అర్థం కావడంలేదు అన్నారు.పోలీసులు ఉద్యోగం సంపాదించాలంటే లక్షలాది మంది కాంపిటీషన్ లో మెరిట్ ద్వారా సాధించి ప్రజలకు సేవ చేస్తుంటే మాపై విజ్ఞత కోల్పోయి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.అలాగే ఉద్యోగం వచ్చిన తరువాత నీతి నిజాయితీగా పనిచేసే మాపై అవినీతి సామ్రాజ్యానికి వారసుడు మీరు కూడా మమల్ని మాట్లాడుతుంటే దయ్యాలు వేదం వల్లించినట్టుంది అని అన్నారు.అవినీతి సంపాదన కేసులులో ముద్దాయిలుగా ఉంటే మా పోలీస్ వ్యవస్థ మిమ్మల్ని చర్లపల్లి జైల్లో పెట్టింది మర్చి పోయి మా పోలీస్ వ్యవస్థ ను చులకనగా మాట్లాడటం దగదన్నారు.అవినీతి సామ్రాజ్యానికి మీరు రాజు కాబట్టి ఆ విధంగా చేయాలని మీరు పోలీసులకు సూచిస్తారు అని అన్నారు.కానీ ప్రస్తుతం ఉన్న పోలీసు అధికారులు ఆ విధంగా పనిచేసే వారేవ్వరులేరన్నారు.మీరు మాట్లాడుతున్న భాష బాగోలేదు సరి చేసుకోమని హితవు పలికారు.ఒకసారి పునరాలోచించుకొని మాట్లాడండి అని అన్నారు.అంతేకానీ పోలీసులకు మీరు హెచ్చరిక చేయడం కరెక్ట్ కాదన్నారు.మీరు ఇచ్చిన పోలీస్ యూనిఫామ్ మా వాళ్ళు వేసుకోలేరని అన్నారు.కష్టార్జితంతో హెచ్చించి వేసుకున్న యూనిఫారంకి విలువెక్కువ అని అన్నారు.ఏదో ప్రజలు ఒకసారి అవకాశం మిచ్చి 151 మంది ఎమ్మెల్యే లను గెలిపిస్తే అహంకారంతో వ్యవస్థలను నిర్వీర్యం చేసారన్నారు.ఆంధ్ర రాష్ట్రాన్ని మూడు రాజధానులు చేస్తానని వీర్రావిగి అడ్రస్ లేకుండా పోయారన్నారు.అందుకే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని, మీ పరిపాలన తిరస్కరించారన్నారు. మీరు మాజీ ముఖ్యమంత్రి అని మరచి పోయరన్నారు.ప్రస్తుతం మన రాష్ట్రంలో మీరు మాట్లాడే భాష తీరు బాగాలేదన్నారు.మీ తీరు మార్చుకోవాలని పోలీస్ శాఖ తరపున సూటిగా మేము ప్రశ్నిస్తున్నాం అన్నారు.పోలీసుల మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యవహరించొద్దు అని హితవు పలికారు.

# ప్రజా దర్బార్‌కు విశేష స్పందన





**జగ్గయ్యపేట ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక ఉక్కు కళావేదిక లో పట్టణ ప్రజల సమస్యల పరిష్కార నిమిత్తం బుధవారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించి,వారి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఉక్కు కళా వేదిక లో జరిగిన 'ప్రజా దర్బార్'లో వివిధ సమస్యలతో బాధపడుతున్న ప్రజల నుండి శ్రీరాం రాజగోపాల్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం వినతులు స్వీకరించారు. ఎన్డీఏ ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని, వారి కష్టాలను తొలగించడానికి కృషి చేస్తుందని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు సమస్యలను ప్రజలు వారి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా కొన్ని వార్డులలో, ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న వార్డులలో మౌలిక వసతులు అన్ని సమకూర్చాలని శాంతినగర్ వాసులు కోరియున్నారు. అలానే స్థానిక విలియంపేట, క్రిస్టియన్ పేట, సీతారామ పురం ప్రజలు మాకు సమయానుకూలంగా మంచినీటి సదుపాయం కల్పించాలని, మధ్యాహ్న సమయంలో మంచినీటి సౌకర్యం ఇస్తున్న కారణంగా పనులకు వెళ్లే వారు ఇబ్బంది పడుతున్నారని, వీలైతే ఉదయాన్నే లేదా సాయంత్రం మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని వారికి తెలియజేశారు. వీటన్నిటిపై సానుకూలంగా స్పందించిన ఇరువురు పట్టణంలో నలుమూలల మౌలిక వసతులు అన్ని సమకూరేలా చర్యలు తీసుకుంటామని, పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని, సమస్యలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ ప్రజా దర్బార్ లో మొత్తం 174 అర్జీలు రావడం జరిగిందని అందులో 70 అప్లికేషన్లు రెవెన్యూ విభాగంలో 75 అప్లికేషన్లు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో 10 అప్లికేషన్లు ఎలక్ట్రిసిటీ విభాగంలో మిగతా అప్లికేషన్లు హౌసింగ్ పోలీస్ ఆర్ అండ్ బి ఇరిగేషన్ విభాగములలో ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**శ్రీకాకుళం డీసీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్**




**ఘంటసాల మేజర్ న్యూస్:** వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని శ్రీకాకుళం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ అయినపూడి భాను ప్రకాష్ పేర్కొన్నారు. గురువారం ఘంటసాల గ్రామంలోని మల్లంపల్లి రోడ్డులో ఉన్న రాఫా ఫస్ట్ ఎయిడ్ సెంటర్ వద్ద పర్ణశాల ప్రార్ధనా మందిరం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎండలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి గ్రామాలలో పంచాయతీల ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ప్రభు త్వంతో పాటు ప్రజలు కూడా ముందుకు వచ్చి ఇలా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయం అని తెలిపారు. చలివేంద్రం ప్రారం భిస్తున్న తొలి రోజు సందర్భంగా 400 మందికి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షామియానా బాషా, పాస్టర్ రాజు, కిరణ్, సుకన్య, సంఘ విశ్వాసులు రాము, రమేష్, మల్లేశ్వరరావు, వంశీ, దాసు, పృద్వి తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టం




**మొవ్వ (ఏప్రిల్ 9) మేజర్ న్యూస్:** బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమని ఐసిడిఎస్ సూపర్వైజర్ వై పుణ్యవతి తల్లులకు సూచించారు. పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా బుధవారం మొవ్వ గ్రామ శివారు నరసంపాలెం అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం పై తల్లులకు గర్భిణీ స్త్రీలకు సూపర్వైజర్ అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన దగ్గరనుంచి తల్లిపాలు ఇవ్వాలని, సకాలంలో బిడ్డకు వ్యాక్సిన్ వేయించాలని, గర్భిణీ స్త్రీలు అంగన్వాడి కేంద్రంలో పేరు నమోదు చేసుకుని తద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోపరుచుకోవాలని పుణ్యవతి సూచించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఎం.నాగమల్లేశ్వరి పలువురు గర్భిణీ స్త్రీలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## అధిక సేవా రుసుములు వసూలు చేస్తే కఠిన చర్యలు

**మీసేవ, సచివాలయాలకు తహశీల్దార్ ఆదేశాలు**



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని మీసేవ కేంద్రాలు, గ్రామ సచివాలయంలలో అందుబాటులో ఉన్న అన్ని రెవిన్యూ సేవలకు సంబంధించి ప్రభుత్వం వారు నిర్ణయించిన రుసుములు మాత్రమే ప్రజల వద్ద నుండి వసూళ్ళు చేసి, సదరు సేవలను ఆన్లైన్‌లో నమోదు చేయవలసినదిగా గుడ్లవల్లేరు తహశీల్దార్ బి.లోకరాజు ఆదేశించారు. మండలంలో ఎక్కడైనా అధిక సేవా రుసుము వసూళ్ళు చేసినట్లు సమాచారం వచ్చిన యెడల, వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోబడునని తహశీల్దార్ ఒక ప్రకటనలో తెలియజేసారు. సదరు రెవిన్యూ సేవలకు సంబంధించి ప్రభుత్వం వారు నిర్ణయించిన రుసుముల పట్టికను ప్రతి మీసేవ, గ్రామ సచివాలయంలో ప్రజలు గమనించే విధముగా ప్రచురణ చేయవలెనని, అర్జిదారులకు వారు చెల్లించే రుసుము వివరాలపై అవగాహన కలుగచేయాలని మీసేవ నిర్వాహకులు, సచివాలయ ఉద్యోగులను తహశీల్దార్ లోకరాజు కోరారు.

## అయోధ్య రామాలయంలో భారీ అన్న సమారాధన



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఘంటసాల మండలం శ్రీకాకుళం సోమిశెట్టి వారి వీధి అయోధ్య రామాలయంలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని సోమవారం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్న సమారాధన కార్యక్రమంలో సుమారు 1500 మంది భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులకు అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, శ్రీకాకుళం పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## అగ్ని బాధితులకు గ్యాస్ పొయ్యిలు, దుస్తులు పంపిణీ

**మొవ్వ (ఏప్రిల్ 9) మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోసూరు గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన అగ్ని బాధిత కుటుంబాలకు ఉయ్యూరు ఉషా డిజైనర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు 16 వేల రూపాయలు విలువచేసే గ్యాస్ పొయ్యిలు దుప్పట్లు దుస్తులు తదితరాలు స్థానిక తహసిల్దార్ కే మస్తాన్ చేతుల మీదుగా బుధవారం బాధిత కుటుంబాలకు అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యదర్శి శీలం నారాయణరావు ఆర్ఐ విజయదుర్గ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు ఆలపాటి ఉషారాణి, ఝాన్సీ రాణి, జస్విత చౌదరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ, పక్వాడపై అంగన్వాడీలకు అవగాహన



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఘంటసాలలోని 59 అంగన్వాడి సెంటర్లలో పోషణ పక్వాడ పై గర్భవతులుకు, బాలింతలకు ఈ నెల 8 నుండి 22 వరకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు అంగన్వాడి సూపర్వైజర్ టి.రమానాగమణి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని లంకపల్లి అంగన్వాడి - 2లో పోషణ పక్వాడ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భవతి అయినా నాటి నుండి బిడ్డను ప్రసవించే వరకు 1000 రోజుల పోషణపై తల్లి, బిడ్డలు తీసుకోవలసిన జాగ్రత్తలపై పూర్తి అవగాహన కల్పించినట్లు సూపర్వైజర్ రమానాగమణి తెలిపారు. అంగన్వాడీ కార్యకర్త పి సుధారాణి, ఆయా జి. రేవతి, తల్లులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవాలు ప్రారంభం








**నందిగామ, మార్చి 9, మేజర్ న్యూస్ :** మండలంలోని అంబారుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి, ఆలయ ఈవో గెల్లి హరి గోపీనాథ్ బాబు, ఉత్సవ కమిటీ సభ్యుడు మంచాల మాధవరావు లు సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవాలను ప్రారంభించారు. ఆలయ అర్చక స్వాములు నందిగామ సుబ్బారావు శాస్త్రి ఆధ్వర్యంలో శ్రీ సత్యమ అమ్మవారికి పంచామృత అభిషేకాలు, రజిత కవచ అలంకరణలు, కుంకుమార్చనలు శ్రీ చక్ర నవ్వర్ణార్చన ఖడ్గమాల పూజలు జరిగాయి. టీటీడీ వేద పండితులు దుర్భాగుల రఘునాథ శర్మ అవధాని ఆధ్వర్యంలో యాగాశాలలో ఉత్సవాలు పురస్కరించుకొని లక్ష్మీ గణపతి మృత్యుంజయ నవగ్రహ సరస్వతి చండీ సహిత రుద్రహోమాది క్రతువులు వేదక్తంగా జరిగాయి ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## షెల్టర్ హోమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**పెదపారుపూడి ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెద పారు పూడి లో హల్లెలూయ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన షెల్టర్ హోమ్ (అనాధ ఆశ్రమం) ను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా బుధవారం ప్రారంభించారు. సమాజ సేవా దృక్పథంతో ఈ ఆశ్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా కుమార్ రాజా నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** ఏ.కొండూరు మండలంలో ఇటీవల వచ్చిన గాలి దుమ్ము వర్షాల వల్ల నష్ట పోయిన రైతులను ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదు కోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ఆళ్ల అమ్మిరెడ్డి డిమాండ్ చేశారు. మండలంలో బుధవారంరైతు సంఘం ఆధ్వర్యంలో రామచంద్రాపురం, కృష్ణారావు పాలెం, చీమలపాడు పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా అమ్మిరెడ్డి మాట్లాడుతూ రామచంద్రాపురం గ్రామంలో గర్నేపూడి నరసయ్య అనే రైతు మూడు ఎకరాల 50 సెంట్లు బొప్పాయి తోట వేసి ఎకరాకు లక్ష ఇరవై వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట చేతికొచ్చే దశలో తోటంతా పూర్తిగా గాలి దుమ్ముకు పూర్తిగా పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మండలంలో పంట నష్టం తీవ్రంగా జరిగిందని మండలంలో సుమారుగా 400 ఎకరాలు మొక్కజొన్న పూర్తిగా నేలకొరిగిందని 100 ఎకరాలు పైచిలకు బొప్పాయి తోటలు పూర్తిగా విరిగి పడి పోయాయని అలాగే మామిడి కాయలు నేల రాలిపోయి రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టపరిహారం బొప్పాయికి ఎకరానికి లక్ష రూపాయలు మొక్కజొన్నకు 50, 000 మామిడికి ఎకరానికి 50, 000 నష్టపరిహారం చెల్లించాలని అమ్మిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పర్యటన అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అగ్రికల్చర్ ఏడిఏకి అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పానెం ఆనందరావు, సూరెడ్డి పిచ్చేశ్వరరావు పి వెంకటేశ్వరరావు, తుళ్లూరు లక్ష్మయ్య, దోబగుంట్ల కిషోర్, నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలే ఈ దేశానికి శిరోధాన్యం



**ఘంటసాల, మేజర్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలతో విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని మచిలీపట్నం యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ కె వెంకట్ రావు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని ఘంటసాల మండలం శ్రీకాకుళం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహమునకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా రూ.40వేలు విలువైన ఇన్వర్టర్, వాటర్ ప్యూరిఫైయర్, 20 కుర్చీలను బుధవారం సాయంత్రం వార్డెన్ పీతల జ్ఞాన సుందరి సమక్షంలో అందించారు. రీజనల్ హెడ్ వెంకట్ రావు మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు సామాజిక సేవలు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందించిన బ్యాంక్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో ఇబ్బందులు పడుతూ ఉన్నత విద్యను అభ్యసించి భారత రాజ్యాంగాన్ని రాసి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. అలాంటి మహనీయుని ఆశయాలకు అనుగుణంగా ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి అనేకమందికి సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ముందుగా ఎస్సీ హాస్టల్ కి అందించిన ఇన్వర్టర్, ప్యూరిఫైయర్ వాటర్ ఫిల్టర్, కుర్చీలను రిబ్బన్ కత్తిరించి మచిలీపట్నం రీజనల్ హెడ్ వెంకట్ రావు, డిప్యూటీ రీజనల్ హెడ్ కె. యు రామ లింగ రెడ్డి, తెలుగురావుపాలెం సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు ప్రారంభించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మచిలీపట్నం రీజనల్ కార్యదర్శి జి.శేషగిరి రావు, అధ్యక్షులు ఎల్.ధనరాజు, మాజీ సర్పంచ్ మునిపల్లి బుజ్జి, ప్రముఖులు కుంపటి చిట్టిబాబు, రాచూరి కమలాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్‌పై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలి

### కృష్ణాజిల్లా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం ప్రకారం ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న పోలీసులను బట్టలు ఊడదీసి తన పవర్ చూపిస్తానని బెదిరించిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై తక్షణమే నాన్ బైలబుల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కృష్ణా జిల్లా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి బాలాజీ బుధవారం మచిలీపట్నంలో డిమాండ్ చేశారు. కోట్ల రూపాయల కుంభకోణంలో పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న కోర్టు వాయిదాలకు హాజరు కాకుండా తిరుగుతున్న జగన్మోహన్ రెడ్డి బహిరంగంగా పోలీసులను హెచ్చరించడం విధి నిర్వహణలో ఉన్న పోలీసులను కించపరచడం అవమానపరచటం కింద వస్తుందని బాలాజీ అన్నారు. బాధ్యత గల శాసనసభ్యునిగా మాజీ ముఖ్యమంత్రిగా పోలీసులు గౌరవించవలసిన జగన్మోహన్ రెడ్డి వీధి రౌడీ గా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని బాలాజీ ప్రశ్నించారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి రాష్ట్ర డి.జి.పి తక్షణమే స్పందించాలని బాలాజీ డిమాండ్ చేశారు. పోలీసు వ్యవస్థ ఒక్క నిమిషం కళ్ళు మూసుకుంటే సమాజం అల్లకల్లోలం అవుతుందని విషయం మీకు తెలియదా అని జగన్మోహన్ రెడ్డిని బాలాజీ ప్రశ్నించారు. అధికార పార్టీకి ప్రతిపక్ష పార్టీకి, ఏ కార్యక్రమాలు జరిగినా కుటుంబ సభ్యులుని విడిచి పెట్టి ప్రాంతం కానీ ప్రాంతాల్లో బందోబస్తు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలకు తమ ప్రాణాలను అడ్డుపెడుతున్న పోలీసులను ఎవరూ కూడా ఎప్పుడు దూషించకూడదు ద్వేషించకూడదని అని బాలాజీ అన్నారు.. పోలీసు వ్యవస్థ 24 గంటలు సమాజానికి రక్షణ వ్యవస్థ అని బాలాజీ అన్నారు. పోలీస్ కానిస్టేబుల్ గా ఎన్నిక కావడానికి ఎన్నో అర్హతలు కావాలని అంచలంచలుగా ఎదుగుతున్న పోలీస్ ల వ్యవస్థను బట్టలూడదీసి నిలబెడతామన్న జగన్మోహన్ రెడ్డి మాటలు తన దిగజారుడుతనానికి నిదర్శనం అని బాలాజీ అన్నారు. తక్షణమే జగన్మోహన్ రెడ్డి పోలీసులకు బహిరంగంగా బేషరతుగా క్షమాపణ చెప్పాలని బాలాజీ డిమాండ్ చేశారు. కోడి కత్తి కేసు బాబాయ్ హత్య, మద్యం స్కాములు వంటి అనేక క్రిమినల్ కేసులో సంబంధం ఉన్న జగన్మోహన్ రెడ్డి పోలీసు వ్యవస్థను దూషించడం సరికాదు అన్నారు.

తాను పరిపాలించిన ఐదు సంవత్సరాలు పోలీసులు లేకుండా బయటకు రాని జగన్మోహన్ రెడ్డి, ప్రస్తుతం పోలీసు సంరక్షణతోనే బయటికి వస్తున్న జగన్మోహన్ రెడ్డి, ఆ పోలీసులనే కించపరిచే విధంగా మాట్లాడటం సరైన విధానం కాదని బాలాజీ అన్నారు. పోలీస్ వ్యవస్థ పై నమ్మకం లేకపోతే జగన్మోహన్ రెడ్డి తనకు కేటాయించిన పోలీస్ ఎస్కార్ట్‌ను బే షరతుగా ఉపసంహరించుకోవాలని బాలాజీ అన్నారు. జగన్మోహన్ రెడ్డి పై ఉన్న అన్ని కేసులు ఏ విధమైన అలసత్వం లేకుండా తక్షణమే విచారణ చేయాలని కూడా బాలాజీ డిమాండ్ చేశారు. అందుకు ఉభయ రాష్ట్రాలలోని డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ తగిన చర్యలు తీసుకోవాలని బాలాజీ కోరారు.



## రామచంద్ర రావు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పరామర్శ

**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఘంటసాలకు చెందిన ఎన్నారై, ఘంటసాల డాట్ నెట్ నిర్వాహకులు, రచయిత వేమూరి రాజేష్ తండ్రి రామచంద్ర రావు (బంగారయ్య) గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. రామచంద్రరావు కుమారుడు ఎన్నారై వేమూరి రాజేష్ వారి కుటుంబ సభ్యులను బుధవారం ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పలువురు కూటమి నాయకులతో కలిసి పరామర్శించారు. రామచంద్రరావు అనారోగ్య కారణాలు గూర్చి ఆయన అడిగి తెలుసుకున్నారు. రామచంద్ర రావు చిత్రపటానికి పలువురు కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తుమ్మల చౌదరిబాబు, గొర్రెపాటి వెంక ట రామకృష్ణ, బండి పరాత్పరరావు, రమేష్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# కొత్తపేట రేవు దుర్ఘటన తీవ్ర ఆవేదన కలిగించింది





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కొత్తపేట రేవు దగ్గర దుర్ఘటన తీవ్ర ఆవేదన కలిగించిందని యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. ఇటీవల మండల పరిధిలోని మోదుమూడి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు శ్రీరామనవమి సందర్భంగా కొత్తపేట వద్ద కృష్ణానదిలో స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు రేవులో మునిగి మృతి చెందారు. ఈ ఘటనలో మత్తి వర్ధన్, మత్తి కిరణ్, మత్తి దొరబాబు మృతి చెందగా, వారి తల్లిదండ్రులను వెంకట్రామ్ బుధవారం పరామర్శించారు. వారి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ఆయన వెంట కోడూరు డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, జనసేన పార్టీ గ్రామ కన్వీనర్, గ్రామ ప్రముఖులు బచ్చు వెంకట నారాయణ, టీడీపీ గ్రామ అధ్యక్షులు టీడీపీ గ్రామ అధ్యక్షులు బచ్చు నాగమల్లేశ్వరరావు, కూటమి నాయకులు బచ్చు శ్రీహరి, బచ్చు రామాంజనేయులు, బచ్చు వెంకట రామారావు, బచ్చు ప్రశాంత్, తోట పెదబాబు ఉన్నారు. అనంతరం ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన సింహాద్రి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను బందలాయి చెరువు గ్రామం వెళ్ళి పరామర్శించారు. శ్రీనివాసరావు మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట జనసేన పార్టీ గ్రామ కన్వీనర్ కమ్మిలి మారిబాబు, నాయకులు కొండవీటి లోకేశ్వరరావు ఉన్నారు.

## పోస్ట్‌మెన్ వసంతరావును ఉద్యోగం నుండి తొలగించండి

**పోస్టల్ శాఖ విచారణలో జావీద్ స్టేట్మెంట్**



**జగ్గయ్యపేట ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ :** ఎన్నికల నిబంధనలు అతిక్రమించి విధులను నిర్లక్ష్యం చేసిన పోస్ట్ మెన్ పీవీ వసంతరావు పోస్టల్ శాఖ జాయింట్ మేనేజర్ మహమ్మద్ లతీఫ్ ఆలీ విచారణ నిర్వహించారు. 2024 సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికలలో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనడం పై ఎన్నికల కమిషన్ నిషేధించినప్పటికీ పోస్ట్ మెన్ వసంతరావు నేరుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వంలోని పోస్టల్ శాఖ ద్వారా జీతం తీసుకుని, ఉద్యోగాన్ని నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేటు వ్యక్తుల ద్వారా విలువైన సమాచారాన్ని అనగా ఉత్తరాలు ఇతర కార్యకలాపాలను పంపిణీ చేయిస్తున్నారు. వసంత రావు ఇప్పటికీ నాలుగు సార్లు శాఖా పరమైన సస్పెన్షన్లకు గురై తిరిగి మరల సస్పెన్షన్ ఎత్తివేసి, యధా ప్రకారం జగ్గయ్యపేట బ్రాంచ్ కార్యాలయ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగించటం జరుగుతుందని వీరికి జగ్గయ్యపేట బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ నుండి పోస్టల్ శాఖ ఉన్నతాధికారుల వరకు పూర్తి సహకారాలను అందించటం వలన వారు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి వారిని ప్రోత్సహిస్తున్న సంబంధిత అధికారులపై కూడా చర్య తీసుకుని, జగ్గయ్యపేట ప్రాంతంలో పోస్టల్ శాఖ పోస్ట్మాన్ వసంతరావు అసాంఘిక శక్తిగా మారినందున వారి వలన అనేక మందికి ప్రాణాపాయ పరిస్థితి, ఆర్థికపరమైన నష్టాలు జరిగినందున వారిని వెంటనే ఉద్యోగం నుండి తొలగించవలసిందిగా కోరారు. ఈ విచారణకు హాజరై విచారణను పోస్ట్ మెన్ పి.వి వసంతరావుకు అనుకూలంగా అధికారులు వ్యవహరించడంతో విచారణను తను బహిష్కరిస్తున్నట్లు తెలియజేయడం జరిగింది.

## పోలీస్ స్టేషన్‌కు లాప్టాప్ వితరణ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక పోలీస్ స్టేషన్‌లోని సిఐ కార్యాల యానికి లాప్టాప్‌ను బుధవారం అందచేశారు. నియోజకవర్గంలోని ప్రముఖ పారిశ్రామిక వేత్త అప్పికట్ల అప్పారావు సమకూర్చిన లాప్టాప్ ను ఆయన సోదరుడు అప్పికట్ల నాగ వీరాంజనేయులు సిఐ యువ కుమార్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో తోట సోమశేఖర్ కోడూరు మండల జనసేన ఉపాధ్యక్షుడు, చందు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా చిన్న కోటేశ్వరరావు



**నందిగామ, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** పట్టణం కాకాని నగర్‌లో మంగళవారం నాడు నందిగామ మున్సిపల్ స్టాండిం గ్ కౌన్సిల్‌గా నియమితులైన పులవర్తి చిన్న కోటేశ్వరరావు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఏచూరి రాము, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవనిగడ్డలో కార్పొరేషన్ రుణాల పండుగ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సుదీర్ఘ కాలము తర్వాత పలు కార్పొరేషన్ ద్వారా రాయితీ రుణాలకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. పలు కార్పొరేషన్ ద్వారా రాయితీ రుణాలుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు తమ యోగ్యతాపత్రాలతో నిర్వహించిన మౌకిక పరీక్షలకు హాజరయ్యారు. మండలంలోని పలు గ్రామాల చెందిన దరఖాస్తు దారులతో అధికారులతో బ్యాంకు సిబ్బందితో కార్యాలయం ఆవరణ నిండిపోయింది మండలంలో 104 యూనిట్లకు గాను 1040 మంది దరఖాస్తులు చేసుకోగా, వీరిలో 576 మంది మౌఖిక పరీక్షలకు హాజరైనట్లు ఎంపీడీవో మరియా దేవి చెప్పారు. అవనిగడ్డ ఎస్ బి ఐ, ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, ఎస్ బి ఐ (ఎ డి బి) అధికారులైనఎస్ రామకృష్ణరాజు, రవితేజ, వినీల వరుణ్,రామయ్యలు దరఖాస్తు దారుల అర్హతపత్రాలను పరిశీలించి మౌఖిక పరీక్షలు నిర్వహించారు.

## రెండవ రోజు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు



**కంచికచర్ల ఏప్రిల్ 9 మేజర్ న్యూస్ :** చంద్రన్న స్వయం ఉపాధి రుణాలకు దరఖాస్తు చేసుకున్న అర్జీదారులు బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్పొరేషన్ రుణాల ఎంపీడీవో లక్ష్మీ కుమారి పర్యవేక్షించారు. మండలంలో కంచికచర్ల, బత్తినపాడు గ్రామాలకు వివిధ కార్పొరేషన్ రుణాలకు మొత్తం 846 దరఖాస్తులు చేసుకోగా ఇంటర్వ్యూలకు 603 హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివో పిఆర్డి శ్రీనివాస్, బ్యాంకు మేనేజర్లు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ప్రతి నీటి బొట్టు విలువైనదే..



**నందిగామ, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యులు తంగిరాల సౌమ్య ఆదేశాలతో ఏర్పాటు చేసిన హాల్ చైర్మన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక 14 వ వార్డులో మంచినీటి సమస్య ఉందని చైర్ పర్సన్ దృష్టికి రాగానే తక్షణమే మండవ కృష్ణకుమారి స్పందించి మంచినీటి ట్యాంకర్ తో పాటు 14 వ వార్డులో పర్యటించారు. స్థానికులతో మాట్లాడుతూ ట్యాంకర్ దగ్గర మంచినీరు నింపు కునేందుకు వచ్చిన వారితో నీరు వృధా చేయరాదని సూచించారు.

## నిర్ణీత రుసుములే వసూలు చేయాలి

**తహసీల్దార్ వనజాక్షి**



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వం సచివాలయాలు, మీ సేవ కేంద్రాల ద్వారా ప్రజలకు అందించే వివిధ రకాల సేవా రుసుములకు నిర్దేశించిన రుసుములు మాత్రమే వసూలు చేయాలని తహసీల్దార్ ద్రోణవల్లి వనజాక్షి తెలిపారు. సచివాలయాలు, మీ సేవా కేంద్రాల ద్వారా రెవెన్యూ శాఖ అందించే వివిధ రుసుములకు అదనంగా ఎక్కువ వసూలు చేసిన కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. అన్ని సేవా కేంద్రాల వద్ద ప్రభుత్వం నిర్దేశించిన రుసుముల నోటీసు బోర్డులు ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం బుక్ రూ.150, డూప్లికేట్ పట్టాదారు పాస్ బుక్ రూ.150, అడంగల్ సవరణ రూ.50, అడంగల్ సవరణ (పట్టాదారు పాస్ బుక్తో కలిపి) రూ.150లు, భూమి సర్వే (ఎఫ్-లైన్) రూ.550, ఆర్ఆర్-1బి రూ.40, కంప్యూటర్ అడంగల్ రూ.40, ఆన్లైన్ పట్టా సబ్ డివిజన్ రూ.550, పట్టాదార్ ఆధార్ సీడింగ్ రూ.50, వ్యవసాయ ఆదాయ ధృవీకరణ పత్రం రూ.50, నివేశనాస్థలం ధృవీకరణ పత్రం (పిసి) రూ.50, కులధృవీకరణ పత్రం రూ.50. ఆదాయ ధృవీకరణ పత్రం రూ.50లు, వ్యవసాయ ఆదాయ ధృవీకరణ పత్రం రూ.50, ఓబీసీ ధృవీకరణ పత్రం రూ.50. ఈడబ్ల్యుఎస్ ధృవీకరణ పత్రం రూ.50, వ్యవసాయేతర భూమి మార్పు కొరకు రూ.50లు వసూలు చేయాలని సూచించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు ఏప్రిల్ 9 మేజర్ న్యూస్:** పామర్రు టౌన్ పాలశీతల కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన వెన్నా కేశవరావు మనుమరాలి మొదటి జన్మదిన వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరమ్మ ఆదరణ కూడికలో ఎమ్మెల్యే



**పామర్రు ఏప్రిల్ 9 మేజర్ న్యూస్:** పామర్రు టౌన్ చాట్లవాని పురంలో జరిగిన చాట్ల అర్జున్ తల్లి వెంకటేశ్వరమ్మ ఆదరణ కూడికలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా మిల్క్ యూనియన్ పైచేస్తున్న అసత్య ఆరోపణలను నమ్మవద్దు



**నందిగామ, ఏప్రిల్ 9, మేజర్ న్యూస్:** గత60 ఏళ్లుగా ఉన్నత విలువలతో పాడి రైతుల ఆర్థిక అభివృద్ధి, ఉద్యోగులకు సంపూర్ణ భద్రత, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తున్న సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ అని యూనియన్ పాలకవర్గ సభ్యులు నెలకుదిటి నాగేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు కోకా వెంకటేశ్వరరావు అన్నారు. అటువంటి యూనియన్ పై రెండు రోజులుగా సోషల్ మీడియా గ్రూపులలో ప్రచారం అవుతున్న అసత్య వీడియో సందేశాలు, ఒక పత్రికలో వచ్చిన వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బుధవారం నందిగామ రామన్నపేట రోడ్ లో గల పాల శీతల కేంద్ర వద్ద జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పాల కేంద్రాల అభ్యున్నతికి ఆంజనేయులు చేస్తున్న కృషిని చూసి తట్టుకోలేక కొందరు ఆయనపై అపవాదులు వేస్తున్నారన్నారు. సమితి ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నంలను ఖండిస్తూ ఈ అసత్య ప్రచారాలపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ పాలశీతల కేంద్ర పరిధిలోని సంఘ అధ్యక్షులు జవ్వాజి భాస్కరరావు, పెమ్మసాని రంగారావు, మానుకొండ రంగారెడ్డి, మల్లెల నాగేశ్వరరావు, వలిబోయిన బాలాజీ, చింతా జనార్దనరావు, హరి గాంధీ, కిలారు నరసింహారావు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం

**ఉద్యోగులు, అధికారుల సమన్వయంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేద్దాం.. : ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ**





**విజయవాడ మేజర్ న్యూస్ :** జిల్లా సమగ్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని ఉద్యోగులు, అధికారుల సమన్వయంతో జిల్లాను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేసి ప్రభుత్వ లక్ష్యాలు నేరవేర్చాడంలో భాగస్వామ్యులము అవుదామని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ అన్నారు. ఏపిఎన్‌జివో అసోసియేషన్ ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ నగర కార్యవర్గ సభ్యులు బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జిల్లా శాఖకు నిర్వహించిన ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు డి.సత్యానారాయణరెడ్డి, సహా అధ్యక్షులు వి.వి. ప్రసాద్, కార్యదర్శి పి. రమేష్‌లకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పదంలో అగ్రగామిక నిలపడంలో ఉద్యోగుల సహకారం ఎంతో కీలమైనదన్నారు. సంక్షేమానికి అభివృద్ధికి సమప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నేరవేర్చాడంలో ఉద్యోగుల భాగస్వామ్యం కీలకమన్నారు. జిల్లా యంత్రాంగం ఉద్యోగులకు అప్పగించిన లక్ష్యాలను సాధించడంలో మరింత కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరువ చేయడంలో ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఉద్యోగులు పారదర్శకమైన సేవలను అందించి జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నిలిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. అనంతరం నూతర కార్యవర్గ సభ్యులను జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సత్కరించి అభినందనలు తెలిపారు. ఏపిఎన్‌జివో ఎన్‌టి ఆర్ జిల్లా నూతన అధ్యక్షులు డి.సత్యనారయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజా రంజక పాలన అందించడంలో వినూత్నశైలిని అవలంభిస్తూ రాష్ట్రంలోనే ఎన్‌టిఆర్ జిల్లాను మార్గదర్శకంగా నిలిపేందుకు కృషి చేస్తున్న జిల్లా యాంత్రాంగానికి అన్ని విధాలుగా సహకరించేందుకు ఉద్యోగులు సిద్దంగా ఉంటారన్నారు. ప్రజా కలెక్టర్‌గా సామాన్య ప్రజల సమస్యలను ఓర్పుగా విని, స్వయంగా పరిష్కార మార్గాన్ని చూపుతూ కింది స్థాయి అధికారులకు సూచించి పరిష్కరిస్తున్న తీరు ఆయా వర్గాల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్న ఉద్యోగులను వెన్ను తట్టి ప్రోత్సహించడం ఉద్యోగులు మరింత ఉత్సహాంగా పనిచేయుటకు దోహదపడుతుందన్నారు.

ప్రజలకు సేవలం దించడంలో జిల్లాకు చెందిన ఉద్యోగులకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. దైనందిక విధులతో పాటు జిల్లా యంత్రాంగం నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అంకిత భావంతో సేవలు అందిస్తామన్నారు. జిల్లా కలెక్టర్‌ని మార్యాదపూర్వకంగా కలిసిన వారిలో జిల్లా నూతన అధ్యక్షులు డి. సత్యనారాయణరెడ్డి, సహా అధ్యక్షలు వి.వి. ప్రసాద్, కార్యదర్శి పి. రమేష్, జల్లా కార్యవర్గ సభ్యులు బి. సతీష్ కుమార్, డి. విశ్వనాథ్, జి.రామకృష్ణ, బివి రమణ, వి. నాగార్జున నగర కార్యవర్గ సభ్యులు కె. శివలీల, సివిఆర్ ప్రసాద్, ఎస్‌కె నజీర్ ఉద్దీన్, యం. శ్రీనివాసరావు, కాశీమ్ సాహేబ్, రాంబాబు, విజయశ్రీ, జి. వరప్రసాద్, టి.విద్యాసాగర్, కేశర గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# విజయా అకాడమీలో ఇంగ్లీష్ ల్యాబ్ ప్రారంభం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఆంగ్లభాషపై పట్టుసాధించి విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మాజీ ఎంపీపీ యార్లగడ్డ సోమశేఖరప్రసాద్(లంకబాబు) కోరారు. స్థానిక శ్రీవిజయా అకాడమీలో ఏర్పాటుచేసిన వివి. నాంచారయ్య ఇంగ్లీష్ ల్యాబ్ను లంకబాబు బుధవారం ప్రారంభించారు. నాంచారయ్య మాస్టారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లంకబాబు మాట్లాడుతూ, సీనియర్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు నాంచారయ్య మాస్టారి జ్ఞాపకార్థం ల్యాబ్ ప్రారంభించటం అభినందనీయమన్నారు. పాఠశాల స్థాయిలో అరుదుగా ఉండే ఇంగ్లీష్ ల్యాబ్ను విజయా అకాడమీలో ఉన్నత ప్రమాణాలతో నూతన టెక్నాలజీ ఉపయోగించి ప్రారంభించటం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, విశ్రాంత హెచ్‌ఎం కంఠంనేని కుటుంబరావు, గద్దె రఘురామారావు, ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు, ఇంగ్లీష్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఆర్ జీవితం నేటి తరానికి ఆదర్శనీయం

**ట్రస్ట్ కోశాధికారి హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ**



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చంద్ర రాజేశ్వరరావు జీవితం నేటితనానికి ఆదర్శనీయమని ట్రస్ట్ కోశాధికారి హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ పేర్కొన్నారు. కృష్ణాజిల్లా చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో సి ఆర్ 31వ వర్ధంతి బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ ప్రధాన కార్యదర్శిగా పాతికేళ్లకుపైగా పనిచేసిన కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ఈ ప్రాంత వాసి కావడం గర్వకారణం అన్నారు. దేశమే కుటుంబంగా, ప్రజలే సర్వస్వంగా జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా కొనియాడారు.. సంపన్న కుటుంబంలో పుట్టి పార్టీ కోసం, ప్రజల కోసం సర్వస్వం త్యాగం చేసిన ఆదర్శ కమ్యూనిస్టు సీఆర్ నిరాడంబర జీవితం నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శనీయమన్నారు. మారుమూల గ్రామమైన మంగళాపురంలో పుట్టిన కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ప్రపంచ స్థాయి నేతగా ఎదిగారన్నారు.. ఉన్నత చదువు కోసం బెనారస్ వెళ్లిన సీఆర్ అక్కడే ఆర్‌ఎస్‌ఎస్‌కు వ్యతిరేకంగా విద్యార్థులను సంఘటితపరిచి ఉద్యమించరన్నారు. స్వగ్రామంలో జమీందారుల, భూస్వాముల దోపిడీకి గ్రామంలో ఉన్న ముదిరాజులు, వ్యవసాయ కూలీలు గురవటం ప్రత్యక్షంగా చూసి చలించిన రాజేశ్వరరావు అందరిని సంఘటితపరచి పోరాటాలకు సన్నద్ధం చేసారన్నారు. చల్లపల్లి జమీందారు ఆక్రమణలో ఉన్న వేలాది ఎకరాలను పేదలకు పంపిణి చేసిన ఘనత రాజేశ్వరరావుకి దక్కుతుందన్నారు. మంగళాపురంలో ప్రారంభమైన పోరాట ఉద్యమం దేశ వ్యాపితంగా భూ పోరాటాలను ప్రభావితం చేసిందని గుర్తు చేశారు. నేటి తరం రాజకీయ నాయకులు సీఆర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లు పెద్ది రత్నకుమారి, సి ఆర్ వికాస కేంద్రం ట్రస్ట్ సభ్యులు మేకా నరసింహారావు, కంఠంనేని జ్యోత్స దేవి, సిపిఐ నాయకులు అట్లూరి వెంకటేశ్వరరావు చంద్ర సుబ్బారావు, మాలెంపాటి కోటేశ్వరరావు, అల్లూరి బాబురావు, కొల్లూరి శ్రీధర్, నక్క శ్రీనివాసరావు, కొర్రపాటి ముఖర్జీ, సిద్దా బత్తుల బాలయ్య, సిద్దా బత్తుల వాసు, హేమార్జున, ఆర్‌ఎంపి శేషు, లంకా నాగమల్లి తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన పది పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** పదో తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం క్యాంపు ఏప్రిల్ 3 నుంచి 9వ తేదీ వరకు ఏడు రోజుల పాటు బిషప్ అజరయ్య హైస్కూల్ విజయవాడలో జరిగింది. ఈ రోజుతో క్యాంపు ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా క్యాంపులో పాల్గొన్న ఉపాధ్యాయులు అందరికీ ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖ అధికారి యూవీ సుబ్బారావు అభినందనలు తెలిపారు.

## భోజనశాలకు భూమి పూజ



**మొవ్వ (ఏప్రిల్ 9) మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మొవ్వ పిఎం శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల భోజనశాల నిర్మాణానికి డాక్టర్ తాతినేని గోపాలరావు బీనాదేవి దంపతులు 50 లక్షలు సొంత వ్యయంతో విద్యార్థులకు భోజనశాల నిర్మాణానికి విరాళం అందించి బుధవారం భూమి పూజ చేశారు. ఎంతో సహృదయంతో తాతినేని గోపాలరావు బినాదేవి దంపతులు విద్యార్థుల భోజనశాల నిర్మాణానికి విరాళం అందించడం ఎంతో అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీదేవి అన్నారు. ఈ సందర్భంగా గోపాలరావు బినా దేవి దంపతులను పాఠశాల యాజమాన్యంతో పాటు విద్య కుటుంబం పలువురు గ్రామస్తులు అభినందించారు.

## పౌష్టికాహారంపై శ్రద్ధ తీసుకోవాలి



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారంపై శ్రద్ధ తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ సిహెచ్. ఆదిలక్ష్మి సూచించారు. పోషణా పక్వాడా కార్యక్రమంలో భాగంగా చల్లపల్లి మోడల్ అంగన్వాడీ కేంద్రం, లక్ష్మీపురం సచివాలయం 3 పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆదిలక్ష్మి పాల్గొన్నారు. ఈనెల 8వ తేదీన ప్రారంభించిన పోషణా పక్వాడా కార్యక్రమాలు 22వ తేదీ వరకు మండలంలోని 59 అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. గర్భవతి అని నిర్ధారించిన తర్వాత నుంచీ ప్రసవించి రెండేళ్లు నిండేవరకు వెయ్యి రోజుల సంరక్షణ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ఆరేళ్ల వరకు పిల్లల బరువు గురించి వివరించారు. ఆయా కార్యక్రమాల్లో వెల్ఫేర్ అసిస్టెంట్ నాగలక్ష్మి, మహిళా పోలీసులు ఎస్. నాగ లక్ష్మి దుర్గాభవానీ, అంగన్వాడీ కార్యకర్తలు ఎస్కె ముంతాజ్, సుజాత, లీలా వతి, సరిత, ఆశాకార్యకర్తలు, సహాయకులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999